తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, జనవరి 11, 2026 | సంపుటి-2 సంచిక-22 పేజీలు-11
The Largest Readers Local Digital Daily

# నేటి యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్ కు బానిసలై జీవితం నాశనం చేసుకోవద్దు
- క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలి
- సిజిఆర్ ట్రస్ట్ క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

2





## మినీ మేడారంగా అమీన్ పూర్

# సమ్మక్క-సారక్క జాతర

- 22 ఏండ్లుగా కొనసాగుతున్న వనదేవతల మహాజాతర
- ఆలయ కమిటీ అధ్యక్షుడు నీలం బిక్షపతి ఆధ్వర్యంలో ఈ నెల 28, 29, 30, 31 తేదీల్లో ఘనంగా జాతర
- అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని అమీన్ పూర్ లో జరగనున్న శ్రీ సమ్మక్క సారక్క జాతరకు ముస్తాబవుతున్న అమ్మవార్ల గద్దెలు

6



సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం, అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధి అమీన్ పూర్ లో సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద గత 22 ఏండ్లుగా ప్రతి రెండేళ్లకోసారి అంగరంగ వైభవంగ విద్యుత్ కాంతులతో ఈ జాతర నిరంతరంగ కొనసాగుతోంది. మేడారం లో జరుగుతున్న వైభోగం, అంత దూరం వెల్లి చూడలేని భక్తులు పెద్దలు, వృద్ధులు మహిళలు , చిన్నపిల్లలు మన అమీన్పూర్ గ్రామంలో జరుగుతున్న ఈ మహా జాతరకు ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు జంట నగరాలు హైదరాబాద్, సికింద్రాబాద్ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడికి భారీగ తండోప తండాలుగా వారి కుటుంబ సభ్యులతో వచ్చి అమ్మవార్లనుదర్శించు కుంటారు.. మేడారంలో లభించే పుణ్యమే లభిస్తుందనే విశ్వాసంతో వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. ఈ నెల 28, 29, 30,31 తేదీల్లో నాలుగు రోజులపాటు జాతర జరుగుతుందని ఆలయ ఫౌండర్ కమిటీ చైర్మన్ నీలం బిక్షపతి వెల్లడించారు. అమీన్ పూర్, ( సిరిన్యూస్)

## రైతే లైన్ మెన్

- తెగిపోయిన విద్యుత్ తీగలను బిగిస్తున్న రైతు
- మూడు రోజులు కావస్తున్న పట్టించుకోని విద్యుత్ అధికారులు

5



## సర్పంచులు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలి

- అంబేద్కర్ రాజ్యాంగంతోనే దళితులకు గుర్తింపు
- ఎస్సీ ఎస్టీ బిడ్డలు బాగా చదవాలి బాగా ఎదగాలి
- సర్పంచులకు ప్రజా సేవతోనే గుర్తింపు
- ఎస్సీ ఎస్టీల సమస్యలు పరిష్కరిస్తా
- ఎస్సీ ఎస్టీ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య

8



# బర్త్ డే సెలబ్రేషన్స్ అదుర్స్

- మెదక్ జిల్లా వ్యాప్తంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతా రావు జన్మదిన వేడుకలు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనూ వేడుకలు
- మెదక్ లో సర్వమత ప్రార్థనలు
- మెదక్ నుంచి కొర్వి పల్లి వరకు భారీ ర్యాలీ
- దుప్పట్ల పంపిణీ, రక్తదాన కార్యక్రమాలు
- హన్మంతరావు కు విషెస్ చెప్పిన ప్రముఖులు

3



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల మధ్య శనివారం మెదక్ జిల్లా వ్యాప్తంగా ఘనం గా జరిగాయి. మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ ఆధ్వర్యంలో మెదక్ మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించి సర్వమత ప్రార్థనలు చేశారు. పట్టణంలోని కోదండ రామాలయం, వెంకటేశ్వరలయం లో ప్రత్యేక పూజలు చేసి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా వద్ద ప్రార్థనలు చేశారు. పాపన్నపేట మండలం ఏడుపాయల దేవస్థానం వద్ద కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి ప్రత్యేక పూజలు చేశారు. మంబోజి పల్లిలో పేదలకు దుప్పట్లు పంపిణి చేశారు.





మెదక్ ప్రతినిది: (సిరి న్యూస్)





# నేటి యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్ కు బానిసలై జీవితం నాశనం చేసుకోవద్దు
- క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలి
- సిజిఆర్ ట్రస్ట్ క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**గుమ్మడిదల, జనవరి 10 (సిరి న్యూస్):** నేటి యువత, విద్యార్థులు మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి వాటికి అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, పిల్లల నడవడికను, అలవాట్లను నిత్యం తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని పటాన్ చెరువు నియోజకవర్గం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడోత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పిల్లల నడవడికను బట్టి తల్లిదండ్రులు వెంటనే గుర్తించి చెడు మార్గాలకు పోకుండా నివారించవలసిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు వ్యసనాలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. చదువుతోపాటు ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని మానసికంగా శారీరకంగా ఉల్లాసాన్ని పొందాలన్నారు. క్రీడారంగంలో క్రీడాకారులుగా గుర్తింపు పొందుతే జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందన్నారు. 51 గుర్తింపు కలిగిన ఆటలలో తమ పిల్లలు ఏ విధమైన ఆటలో ప్రావీణ్యం సంపాదిస్తారో దాని అనుగుణంగా విద్యార్థులను ప్రోత్సహించవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అధికారికి రిషిపాల్, సిఐ రమణారెడ్డి, ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, యువ నాయకుడు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, చెన్నంశెట్టి సూర్యనారాయణ, సద్ది విజయభాస్కర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రాజేష్, హుస్సేన్, అనంతారం సర్పంచ్ శ్రీనివాస్, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేణు, రాజశేఖర్, మురళి, దేవేందర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, మొగులయ్య, సదానంద రెడ్డి, సత్యనారాయణ, మోహన్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, వాసుదేవరెడ్డి, నరహరి, బిచ్చగారి చంద్రారెడ్డి, ఆంజనేయులు, గోపాల్, రుక్మారెడ్డి అశోక్, మురళి , రాజు, ఏ కృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, కులసంఘాల నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

### ఆటహాసంగా రాష్ట్రస్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీలు

మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదలలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండవ సంవత్సరం వివేకానంద జయంతిని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలకు రాష్ట్రస్థాయి నుంచి క్రీడాకారులు ఎవరైనా పాల్గొనవచ్చని తెలిపారు. పోటీలను మహిపాల్ రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి క్రీడోత్సవాలను ప్రారంభించారు.













# బర్త్ డే సెలబ్రేషన్స్ అదుర్స్

- మెదక్ జిల్లా వ్యాప్తంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతా రావు జన్మదిన వేడుకలు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనూ వేడుకలు
- మెదక్ లో సర్వమత ప్రార్ధనలు
- మెదక్ నుంచి కొర్వి పల్లి వరకు భారీ ర్యాలీ
- దుప్పట్ల పంపిణి, రక్తదాన కార్యక్రమాలు
- హన్మంతరావు కు విషెస్ చెప్పిన ప్రముఖులు





**మెదక్ ప్రతినిది:డిసెంబర్ 10(సిరి న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు, అభి మానుల మధ్య శనివారం మెదక్ జిల్లా వ్యాప్తంగా ఘనం గా జరిగాయి. మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపు నూరి చంద్రపాల్ ఆధ్వర్యంలో మెదక్  మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించి సర్వమత ప్రార్ధనలు చేశారు.పట్టణంలోని కోదండ రామాలయం, వెంకటేశ్వరలయం లో ప్రత్యేక పూజలు చేసి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చి లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దర్గా వద్ద ప్రార్ధనలు చేశారు. పాప న్నపేట మండలం ఏడుపాయల దేవస్థానం వద్ద కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి ప్రత్యేక పూజలు చేశారు.మంబోజి పల్లిలో పేదలకు దుప్పట్లు పంపిణి చేశారు.

## రెండువేల బైకులతో భారీ ర్యాలీ

కాంగ్రెస్ నాయకులు అరుణార్తి వెంకట రమణ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని స్టేడియం నుంచి కొర్వి పల్లి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ సీనియర్ నేత మహిపాల్ రెడ్డి కళ్ళకల్ నుంచి కొర్వి పల్లి వరకు మైనం హన్మంతా రావు కు గజమాల వేసి భారీ వాహనాలతో, బైకులతో ర్యాలీ చేపట్టారు.

## కోర్విపల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మైనంపల్లి హన్మంతా రావు

మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతా రావు తన స్వగ్రామమైన కొర్వి పల్లి లో నీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేలాది మంది అభిమానుల మధ్య మైనం పల్లి హన్మంతా రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల కోసం ప్రత్యేకంగా భారీ స్టేజి ఏర్పాటు చేసి దాంట్లో 60కిలోల కేక్ ను కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు.

## ప్రాణమున్నంత వరకు ప్రజా సేవ చేస్తా మైనం పల్లి హన్మంతే రావు

జీవితంలో ప్రాణమున్నంత వరకు ప్రజా సేవ చేస్తామని ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు స్పష్టం చేశారు.ప్రతియేటా ఇతర ప్రాంతాల్లోని దేవాలయాలకు వెళ్లి పూజలు చేసి వాడినని, తన కొడుకు మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల కోరిక మేరకు ఇక్కడే జరుకుంటున్నట్లు తెలిపారు. అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నల్గొండ గద్దర్ పాడిన పాటలు ఉర్రూతలుగించాయి. జన్మదిన వేడుకలకు హాజరైన వారందరికి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గోపాల్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేతలు తోడుపు నూరి చంద్రపాల్,సుప్రభాత్ రావు, శ్రీనివాస్ రెడ్డి, పూజల హరికృష్ణ,శ్రీనివాస్ చౌదరి, అరుణార్తి వెంకట రమణ, బొజ్జ పవన్, ఉప్పల రాజేష్, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రాజిరెడ్డి,రమేష్ రెడ్డి, సరాఫ్ యాదగిరి, మహేష్ గౌడ్ లతో పాల్గొన్నారు.













# సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో మైనంపల్లి జన్మదిన వేడుకలు





**తూప్రాన్, జనవరి 10 (సిరి న్యూస్) :** తూప్రాన్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన కావేరి గారి వెంకట్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు శనివారం రోజు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు జన్మదిన వేడుకలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో నిర వ్యహించుకోవ డ ం జరిగింది జనవరి 10వ తారీకు నాడు మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చల్వాతో సన్మానించి తన జన్మదిన శుభాకాం క్షలు జరుపుకున్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కావేరి గారి వెంకట్ రెడ్డి చిట్కుల మైపాల్ రెడ్డి ఈ కార్యక్రమానికి అతిరథ మహా రాదులైన నాయకులు ప్రజలు భారీ సంఖ్యలో ముఖ్యమంత్రి నివాసం వద్ద రేవంతన్న జిందాబాద్ కాంగ్రెస్ జిందాబాద్ అనే నినాదాలతో హనుమంతన్న జిందాబాద్ అంటూ నాయకులు భారీ కేకును కట్ చేసి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు ఇలాంటి జన్మదిన శుభాకాంక్షలు మరెన్నో జరుపుకో వాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర నాయకులు కావేరి గారి వెంకట్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ నాయకుడు మనోహరాబాద్ మాజీ సర్పంచ్ మహి పాల్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగారమ్మ సన్నిధిలో మైనంపల్లి జన్మదిన వేడుకలు

- **మైనంపల్లికి ఘన స్వాగతం పలికిన మహిపాల్ రెడ్డి దంపతులు**
- **కాళ్ళకల్ జాతీయ రహదారి పొడవునా నాయకులు, కళాకారులతో భారీ ర్యాలీ**

**మనోహరాబాద్, జనవరి 10. సిరి న్యూస్) :** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు మెదక్ జిల్లా మనోహ రాబాద్ మండలం కాళ్లకల్ 44వ జాతీయ రహదారి వెంట ఉన్న బంగారమ్మ దేవాలయ సన్నిధిలో మనోహరాబాద్ మాజీ సర్పంచ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిట్కుల మహిపాల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావులకు మైపాల్ రెడ్డి దంపతుల తోపాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళాకారుల ఆటపాటలు, నాట్యాలతో ఘన స్వాగతం పలికారు. మైనంపల్లి హను మంతరావుకు భారీ గజమాలతో సత్క రించారు. కాళ్లకల్ 44వ జాతీయ రహదారి పొడవునా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బంగారమ్మ దేవాలయంలో మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో చిట్కుల మహిపాల్ రెడ్డి దంపతులు ఏర్పాటుచేసిన భారీ కేకును మైనంపల్లి హనుమంతరావు కట్ చేశారు. అశేష జనవాణి మధ్య పుట్టినరోజు వేడుకలను జరిపినందుకు మహిపాల్ రెడ్డి దంపతులను మైనంపల్లి హనుమంతరావు అభినందించారు. మీ అభిమానం మరువలేనిదని మహిపాల్ రెడ్డి దంపతులతో పాటు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు మైనంపల్లి హనుమంతరావు అభినందించారు.



# జనావాసాల మధ్యలో ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్

- **గ్రైండింగ్, వెల్డింగ్ సౌండ్స్ తో ఇబ్బందులు పడుతున్న స్థానికులు.**
- **ఫిర్యాదులు చేసినా ఫలితాలు శూన్యం**





**రామచంద్రాపురం, సిరి న్యూస్:** ఐరన్ ఫ్యాబ్రి కేషన్ పరిశ్రమ వల్ల విద్యుత్ నగర్ ప్రజలు ప్రతిరోజు నరకం అనుభవిస్తున్నారు. భారతీన గర్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఎంఐజీ ఫేజ్ 2 విద్యుత్ నగర్ కాలనీలో ఈ సమస్య కొన్నేళ్లుగా కొనసాగుతోంది.జనావాసాలకు దూరంగా నడ పాల్సిన ఫ్యాక్టరీలను కాలనీ మధ్యలో నడిపిస్తుం డడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. వాటివ ల్ల నిత్యం పొల్యూషన్ విడుదలై కాలనీ వాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నా పట్టించుకునే వారే కరు వయ్యారు. ఎంఐజీ ఫేజ్ 2 విద్యుత్ నగర్ కాలనీలో మధ్యలో ఉండే రోడ్డు నంబర్ 6 లో ఏర్పాటు చేసిన ఐరన్ ఫ్యాబ్రికేషన్ పరిశ్రమ వల్ల అక్కడి ప్రజలు ప్రతిరోజు నరకం అనుభవిస్తు న్నారు. కాలనీ వాసుల అవసరాల కోసం కిరాణ షాపులు, కురగాయలు, మిల్క్ సెంటర్ లాంటి వాటి కోసం కేటాయించిన సముదాయాలలో ఐరన్ ఫ్యాబ్రికేషన్ కంపెనీకి ఇచ్చారని స్థానికులు మండి పడుతున్నారు. ఉదయం, రాత్రి తేడా లేకుండా ఐరన్ కట్టింగ్ వర్కులు చేస్తుండడంతో విపరీత మైన శబ్దాలు, నల్లటి పొగ కమ్మే స్తోందని వాటివల్ల ప్రశాంతగా ఉండలేక పోతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇవీకాక ఐరన్ గ్రైండింగ్, వెల్డింగ్ వర్కులతో కాలనీ అంతా మోత మోగిస్తు న్నారని, వాటివల్ల వచ్చే పొల్యూషన్‌తో తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తు న్నాయని చెబుతున్నారు. సదరు ఫ్యాబ్రికేషన్ కంపెనీలో పని చేసే వర్కర్లు మధ్యం సేవించి



బాటిళ్లు, ఇతర సామాగ్రి రోడ్లపైనే ఇష్టానుసారం పడేస్తు న్నారని స్థానికులు ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తిస్తున్నారని వాపోతున్నారు. ఈ విషయంపై కాలనీ వాసులు స్థానిక అధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు మాత్రం తీసుకోలేదని, సోమవారం కలెక్టర్ కార్యాయ లంలో జరిగే ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేస్తామని పేర్కొ న్నారు. ఇప్పటికైనా కాలనీ మధ్యలో ఉన్న ఫ్యాబ్రికేషన్ కంపెనీని అక్కడి తరలించేలా అధికారులు చర్యలు తీసుకో వాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు.



# తహసీల్దార్ ను బదిలీ చేయడంతో సంబరాలు జరుపుకున్న రైతులు

ఝరాసంగం జనవరి 10 సిరి న్యూస్ : రైతులు తమ చెప్పులను బయట విడిచిపెట్టాలనే నిబంధన విధించారనే ఆరోపణలతో పాటు, కార్యాలయం చుట్టూ ఉన్న పచ్చని చెట్లను నరికివేయడం, విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు, అక్రమ వెంచర్లను అరికట్టడంలో విఫలమయ్యాడనే తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. తహసిల్దార్ బదిలీ వార్త తెలుసుకున్న రైతులు ఆనందోత్సాహాలతో కార్యాలయానికి చేరుకొని తపాకులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఇదిలా ఉండగా, ఝరాసంగం నూతన తహసిల్దార్గా కంగ్టిలో విధులు నిర్వహిస్తున్న భాస్కర్ ను జిల్లా కలెక్టర్ నియమించారు.



# రైతే లైన్ మెన్

- తెగిపోయిన విద్యుత్ తీగలను బిగిస్తున్న రైతు
- మూడు రోజులు కావస్తున్న పట్టించుకోని విద్యుత్ అధికారులు



**నర్సాపూర్, జనవరి 10 సిరి న్యూస్)** : నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో హనుమంతపూర్ గ్రామ సమీపంలో ఒక రైతు పంట పొలాలలో కరెంటు తీగలు తెగి పడి మూడు రోజులు కావస్తున్న రైతులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించిన ఫలితం లేదని రైతులు స్వయంగా విద్యుత్ స్తంభాల ఎక్కి మరమ్మత్తులు చేశారు ఈ మరమ్మత్తులు ఏఈ అధికారి ముందే జరగడం విశేషం ఏఈ వివరణ అడగగా ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా మరమ్మత్తులు చేస్తున్నామని ఇక్కడ లైన్ మెన్ లేకపోవడంతో జాప్యం జరిగిందని అన్నారు విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమంలో విద్యుత్ సమస్యలను అధికారులు చేయాలి కాని రైతులతో చేత మరమ్మత్తులు చేయించడంతో ప్రమాదాలు జరుగుతే ఎవరూ బాధ్యత వహిస్తారు అంటూ విమర్శలు వస్తున్నాయి ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతులు కోరుచున్నారు..



# గాలిపటాలలో నియమ నిబంధనలు పాటించండి

- విద్యార్థులారా తస్మాత్ జాగ్రత్త
- విద్యార్థులకు సంక్రాంతి సెలవులు
- గాలిపటాల పోటీలలో విద్యార్థుల నిమగ్నం

**గుమ్మడిదల, జనవరి 10 (సిరి న్యూస్):** విద్యార్థులకు సంక్రాంతి సెలవులు రావడంతో గాలిపటాలను ఎగురవేయడంలో నిమగ్నమైపోతుంటారు. కానీ ఆ గాలిపటాల జోష్ లో విషాదం ఉంటున్న విషయాన్ని మర్చిపోతుంటారు. విద్యార్థులు గాలిపటాలను ఎగురవేయాలని మేడల పైకి రోడ్లపైకి వచ్చి ఎగురవేస్తుంటారు. అటుపక్కన కరెంటు తీగలు ఉండడం మూలాన ప్రమాదాలు జరుగుతాయి. అన్న విషయాన్ని మర్చిపోతుంటారు. గాలిపటాలను ఎగురవేస్తున్న సమయంలో గాలిపటం ఎగిరేసే ప్రాంతంలో కరెంటు తీగలు ఉంటే వాటికి తగలడం జరుగుతుంటాయి. వెంటనే పతంగి తీగలకు తగిలిందనే ఉద్దేశంతో లాగడం జరుగుతుంది. ఇలా లాగడం మూలాన ప్రమాదం చోటు చేసుకునే అవకాశాలుంటాయి. ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు కూడా ఎదురవుతుంటాయి. ఈ విషయంలో తల్లిదండ్రులు విద్యార్థుల వద్ద ఉండి గాలిపటాలను ఎగురవేయించాలి లేదంటే పండుగ పూట విషాదంలో ఉండవలసిన పరిస్థితులు ఎదురవుతుంటాయి.

### ఈ జాగ్రత్తలు పాటించండి

పతంగులను ఎగురవేసే ముందు తప్పనిసరిగా జాగ్రత్తలను పాటించవలసిన అవసరం ఎంతైనా ఉంది లేదంటే తన ప్రాణానికి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. విద్యుత్ స్తంభాలు తీగలు , ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో గాలిపటాలను ఎగురవేయవద్దు.

### బహిరంగ ప్రదేశాల్లోనే పతంగులను ఎగురవేయాలి

### వీలైనంత వరకు ఇరుకైన వీధుల్లో గాలిపటాలను ఎగురవేయొద్దు

పిల్లలే కాదు పెద్దలు కూడా విద్యుత్ తీగల మీద పడిన గాలిపటాలను తీసేందుకు ప్రయత్నించవద్దు వాటికి దారాలను గట్టిగా లాగొద్దు ఇలాంటి వాటిని తీసేందుకు ఊచలను ఏమాత్రం ఉపయోగించకూడదు. తడిసి ఉన్న కర్రలను వాడకూడదు అలా చేస్తే విద్యుత్ ఘాతానికి గురవే ప్రమాదం ఉంది. భవనాలపై నుంచి సగం నిర్మించిన గోడల మీద నిలబడి గాలిపటాలను ఎగురవేస్తే విద్యుత్ ఘాతాలే కాదు హడావిడి కింద పడిపోయే ప్రమాదం ఉంది. కొంతమంది పిల్లలు గాలిపటం కింద పడగానే రోడ్లపై వాహనాలను లెక్కచేయకుండా వాటిని కైవసం చేసుకునేందుకు పరుగులు తీస్తారు ఎట్టి పరిస్థితులను అలాంటి ప్రయత్నాలు చేయవద్దు.

### ప్రమాదం జరిగితే సమాచారం అందించండి

సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో ఏదైనా ఎక్కడైనా చిన్న ప్రమాదం జరిగిన వెంటనే 108 వాహనాలకు సమాచారం అందించండి. విద్యుత్ ప్రమాదం లాంటివి ఏవైనా జరిగితే విద్యుత్ అధికారులకు తగిన సమాచారం వెంటనే ఇవ్వండి.







# మినీ మేడారంగా అమీన్‌పూర్ సమ్మక్క సారక్క జాతర

- **22 ఏండ్లుగా కొనసాగుతున్న వనదేవతల మహాజాతర .**
- **ఆలయ కమిటీ అధ్యక్షుడు నీలం బిక్షపతి ఆధ్వర్యంలో ఈ నెల 28, 29, 30, 31 తేదీల్లో ఘనంగా జాతర నిర్వహణ.**
- **అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధి లోని అమీన్ పూర్ లో జరగనున్న శ్రీ సమ్మక్క సారక్క జాతరకు ముస్తాబవు తున్న అమ్మవార్ల గద్దెలు.**







**అమీన్ పూర్, జనవరి 10, ( సిరిన్యూస్)** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం, అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధి అమీన్ పూర్ లో సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద గత 22 ఏండ్లుగా ప్రతి రెండేళ్లకోసారి అంగరంగ వైభవంగ విద్యుత్ కాంతులతో ఈ జాతర నిరంతరంగ కొనసాగుతోంది. హైదరాబాద్ కు అతి సమీపంలో ఉండటంతో ఈ ప్రాంత సమ్మక్క-సారక్క జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. వరంగల్ జిల్లా ములుగు నియోజకవర్గం మేడారం లో జరుగుతున్న వైభోగం, అంత దూరం వెల్లి చూడలేని భక్తులు పెద్దలు, వృద్ధులు మహిళలు మరియు చిన్నపిల్లలు మన అమీన్పూర్ గ్రామంలో జరుగుతున్న ఈ మహా జాతరకు ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు జంట నగరాలు హైదరాబాద్, సికింద్రాబాద్ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడికి భారీగ తండోపతండాలుగా వారి కుటుంబ సభ్యులతో వచ్చి అమ్మవార్లను ఇక్కడ దర్శించుకుని పసుపు కుంకుమలతో పాటు బంగారం గడ్డలు అంటే అమ్మ వాళ్లకు ఎంతో ఇష్టమైన బెల్లం మరియు ఒడి బియ్యం అమ్మవార్లకు వోడినిండా పోసి మహిళలు ఎంతో ఆనందంతో మొక్కలు తీర్చుకుంటారు మొక్కులు చెల్లిస్తే మేడారంలో లభించే పుణ్యమే లభిస్తుందనే విశ్వాసంతో వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. ఈ కారణంగానే అమీన్పూర్ సమ్మక్క సారక్క జాతరను భక్తులు 'మినీ మేడారం'గా అభివర్ణిస్తున్నారు. తెలంగాణ మహాకుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారక్క జాతరకు మినీ ప్రతిరూపంగా అమీన్పూర్ పట్టణంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు.

### గద్దెల స్థాపన – చరిత్ర

అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బందంకొమ్ము గ్రామానికి చెందిన నీలం బిక్షపతి సంకల్పంతో ఈ జాతరకు నాంది పలికారు. సమ్మక్క-సారలమ్మ ఆలయం, గద్దెల ఏర్పాటు కోసం అప్పటి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డిని ఆశ్రయించగ, ప్రభుత్వం అమీన్ పూర్ గ్రామానికి ఆనుకుని ఉన్న రెండు ఎకరాల గుట్టల భూమిని కేటాయించింది. మొదటగ 2002లో మేడారం నుండి రెండు కుంకుమ భరణలను తీసుకువచ్చి ఆలయ ఫౌండర్ నీలం బిక్షపతి ఆధ్వర్యంలో జాతర నిర్వహించగ, ఇదే క్రమంలో 2005లో గద్దెలను ఏర్పాటు చేశారు. 2006లో తొలి సారిగ ఉత్సవాలను ఘనంగ నిర్వహించగా, అప్పటి నుంచి ఇంతింతై వటుడింతై అన్నట్లుగ ప్రతి రెండేళ్లకో సారి మేడారం తరహాలో లక్షల మంది భక్తులతో జాతర ఘనంగ కొనసాగుతోంది.

### మేడారం తరహా సంప్రదాయాలు

రథసప్తమి రోజున నిర్వాహకులు మేడారం నుంచి కుంకుమను తీసుకొచ్చే సంప్రదాయం కొనసాగిస్తున్నారు. మేడారంతో సమానంగా ఇక్కడ కూడా ప్రత్యేక పూజలు, బోనాలు, నైవేద్యాలు ఘనంగా నిర్వహిస్తారు. గత పది సంవత్సరాలుగ మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో జోగిని శ్యామల బోనం సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

### 28, 29, 30, 31 తేదీల్లో జాతర

ఈ 2026 వ సంవత్సరం కూడా సమ్మక్క సారక్క జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఆలయ అధ్యక్షులు నీలం బిక్షపతి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ స్థానిక జిహెచ్ఎంసి అధికారులు, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ, ఎంపీ, అండతో స్థానిక నేతలు, నియోజకవర్గ స్థాయి నాయకుల సహాయ సహకారంతో అన్ని ఏర్పాట్లు చేసి జాతరను నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ నీలం బిక్షపతి పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీసుల గట్టి బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఈ నెల 28, 29, 30,31 తేదీల్లో నాలుగు రోజులపాటు అమీన్ పూర్ లో సమ్మక్క సారక్క జాతరను కన్నుల పండుగలా ఘనంగ నిర్వహించనున్నామని భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవార్ల కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఆలయ ఫౌండర్ కమిటీ చైర్మన్ నీలం బిక్షపతి వెల్లడించారు.







# కిష్టారెడ్డిపేట ను జీహెచ్ఎంసీ డివిజన్‌గ ప్రకటించాలి




■ అఖిలపక్ష పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

**అమీన్‌పూర్, జనవరి 10, (సిరిన్యూస్)** : పరిపాలన వికేంద్రీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన డివిజన్ల విభజనలో అమీన్‌పూర్ మున్సిపాలిటీకి తీవ్ర అన్యాయం జరిగిందని శనివారం కిష్టారెడ్డి పేట గ్రామ కూడలిలో అఖిలపక్ష బృందం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష చేపట్టారు.. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండ ఏసీ రూముల్లో కూర్చుని గూగుల్ మ్యాప్ ను చూస్తూ ఏర్పాటు చేసిన డివిజన్ల ప్రక్రియ ప్రజాస్వామ్య బద్ధంగ కాలేదని ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు.. అసంబద్ధ విభజన సుమారు 1,20,000 ఓటర్లు కలిగిన అమీన్‌పూర్ మున్సిపాలిటీలో కేవలం రెండు డివిజన్లు మాత్రమే కేటాయించడం ప్రజలను వంచించడమే అని, జీహెచ్ఎంసీ పరిధిలో ఇతర వేరే ప్రాంతాల్లో 20 వేల ఓటర్లు ఉన్న చోట కూడా ఒక డివిజన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం, ఇక్కడ లక్షకు పైగా జనాభా ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు, అమీన్‌పూర్ మండల పరిధి లోని పాత గ్రామాలన్నింటినీ కలుపుతూ, కిష్టారెడ్డిపేటను కేంద్రంగా చేసుకొని వెంటనే నూతన డివిజన్ ఏర్పాటు చేయాలి అని అమీన్ పూర్ మొత్తం కలిపి 4 డివిజన్లు ఏర్పాటు చేసే విధంగ ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించి కిష్టారెడ్డిపేటను ప్రత్యేక డివిజన్ గ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, అలా ప్రకటించకపోతే, రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పరిపాలన సౌలభ్యం పేరుతో ప్రజలకు అన్యాయం చేయవద్దని, డివిజన్ల ఏర్పాటులో సమన్యాయం పాటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు, మాజీ మునిసిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్, మాజీ వైస్ ఎంపీపీ దండు సత్యనారాయణ, మాజీ సర్పంచులు కృష్ణ, శ్రీకాంత్, పాండు, భాస్కర్, మహేష్, నాయకులు ఉపేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, సుధాకర్ యాదవ్,మాణిక్యం, ఈర్ల రాజు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల సీనియర్ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు రైతులు పొందాలంటే రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

■ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్



**గుమ్మడిదల, జనవరి 10 (సిరి న్యూస్)** :కేంద్ర ప్రభుత్వ పథకాలు రైతులు పొందాలంటే తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి, గుమ్మడిదల గ్రామంలో జరుగుతున్న రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన శనివారం పరిశీలించారు. రైతులకు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతీ రైతు కేంద్ర ప్రభుత్వం పథకాలు పొందాలంటే రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలిపారు.ఇందుకోసం భూమి వున్న ప్రతీ రైతు తమ ఆధార్ లింక్ వున్న మొబైల్ తీసుకొని వారి గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారి వద్దకు గాని మీ సమీపంలోని మీసేవ సెంటర్ వద్దకు పోయి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ప్రతీ రోజు ఒక్కో గ్రామం వెళ్లి రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చెయ్యాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.గుమ్మడిదల రైతు వేదిక మరియు నల్లవల్లి గ్రామాలలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, మండల విస్తీర్ణ అధికారి జి. నిఖిత, ఆర్. ఆస్మిత, రైతులు పాల్గొన్నారు.

# గణితంలో బి.శ్రీకళకు పీహెచ్ డీ



**పటాన్ చెరు, జనవరి 10 (సిరి న్యూస్)** : హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని బి.శ్రీకళ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఒక గొట్టంలో కదలిక, సంకోచ ప్రాంత ప్రవాహాల యొక్క గణిత విశ్లేషణ, నమూనా రూపకల్పన'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గణిత శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె.మారుతీ ప్రసాద్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అధ్యయనం శారీరక వ్యవస్థలకు సంబంధించిన సంక్లిష్ట ద్రవ ప్రవాహాల గణిత నమూనాపై గణనీయమైన అంతర్దృష్టులను అందిస్తుందని తెలిపారు. ఈ పరిశోధన, రక్త ప్రవాహం, ఇతర జీవ రవాణా విధానాలకు అనువర్తనాలతో, ఎలాస్టిక్ గొట్టాలలోని సంకోచించిన ప్రాంతాల ద్వారా అలల వంటి కదలికతో జరిగే ద్రవ ప్రవాహంపై దృష్టి పెట్టిందన్నారు. ఈ అధ్యయనం నానోఫ్లూయిడ్లు, మైక్రోపోలార్ ద్రవాలు, జంట ఒత్తిడి ద్రవాలు, హెర్షెల్-బల్క్లీ ద్రవాలు వంటి వివిధ న్యూటన్ స్నిగ్ధత నియమాన్ని పాటించని ద్రవాలపై ఉష్ణ ప్రభావాలను పరిశీలిస్తుందని తెలిపారు. స్థిరత్వం, ఖచ్చితత్వాన్ని నిర్ధారించడానికి స్థాపించబడిన విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగిస్తుందన్నారు. డాక్టర్ శ్రీకళ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ - గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం. రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# యూత్ ఐకాన్ చిట్టిబాబు చేతుల మీదుగా సిరి క్యాలెండర్ ఆవిష్కరణ



**అందోల్ జనవరి 10 (సిరిన్యూస్)** : ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 17వ వార్డు యూత్ ఐకాన్ మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు చేతుల మీదుగా సిరి క్యాలెండర్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిరి న్యూస్ రిపోర్టర్ జెల్ల బాగయ్య, అలీ అబ్బాస్, చోటు ఖాన్, అడ్డు, నజీర్, బుచ్చయ్య, తుడుం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కెరూర్ గ్రామ సర్పంచిగా బాధ్యతలు



**అందోల్, జనవరి 10 (సిరిన్యూస్)** : అందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండల్ కెరూర్ గ్రామంలో నూతనంగా గెలుపొందిన గ్రామ సర్పంచ్ కార్తీక్ గౌడ్, గ్రామ ప్రజలకు ఎంతటి పనైనా వెన్ను దండుగా ఉంటూ నా గ్రామం అభివృద్ధి వైపు ముందు వరసలో ఉంటానని కార్తీక్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా గ్రామ ప్రజలు ఆశీస్సులు నాపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ అదే తరహాలో కార్యక్రమాలు చేపడతానని నేను చేస్తున్న పనిలో అందరూ నాకు సహకరించాలని గ్రామ సర్పంచ్ కార్తీక్ గౌడ్ అన్నారు.

# శరవేగంగా అభివృద్ధి పనులు





**పటాన్ చెరు, జనవరి 10, (సిరి న్యూస్)** : గ్రామాలు, పట్టణాలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన కు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ.. శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం క్యాసారం గ్రామంలో 30 లక్షల రూపాయలతో చేపట్టనున్న కల్వర్టు నిర్మాణ పనులకు, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లక్డారం గ్రామంలో 20 లక్షల రూపాయల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపటనున్న అంతర్గత మురుగునీటి కాలువలు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీల లోనూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.





## సర్పంచ్‌లు ప్రజల కష్టసుఖాల్లో

# పాలుపంచుకోవాలి

- అంబేద్కర్ రాజ్యాంగంతోనే దళితులకు గుర్తింపు
- ఎస్సీ ఎస్టీ బిడ్డలు బాగా చదవాలి బాగా ఎదగాలి
- సర్పంచులకు ప్రజా సేవతోనే గుర్తింపు
- ఎస్సీ ఎస్టీల సమస్యలు పరిష్కరిస్తా
- డబ్బులు ఎక్కువ అయితే దుఃఖం పదవులతో అశాంతి
- ప్రస్తుతం రాజకీయాల్లో గౌరవం తగ్గింది.
- ఎస్సీ ఎస్టీ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య

**కౌడిపల్లి జనవరి10 ( సిరి న్యూస్) :** నూతనంగా గెలుపొందిన సర్పంచులు గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని సర్పంచ్ గా ఉత్తమ సేవలు అందించాలని ప్రజాసేవతోనే గుర్తింపు ఉంటుందని ఎస్టి ఎస్సీల సమస్యలను పరిష్కరిస్తానని ఎస్సీ ఎస్టీ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం మండల పరిధి తునికి నల్ల పోచమ్మ ఆలయ వద్ద అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దళిత రత్న కల్లూరి సంజీవ మిత్ర బృందం ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన ఎస్టీ ఎస్సీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు నర్సాపూర్ నియోజకవర్గం స్థాయిలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరయ్యారు నల్లపోచమ్మ ఆలయ ఈవో రంగారావు పూజారుల ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణం మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం పాల్గొని మాట్లాడారు.. ఎస్సీ ఎస్టీ నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు రాజకీయ పదవులలో సర్పంచ్ పదవి కీలకమని సర్పంచి పదమంటే ముళ్ళ కిరీటం లాంటిదని ప్రజా సేవతోనే గుర్తింపు వస్తుందని అన్నారు. డబ్బు ఎక్కువైతే దుఃఖమని పదవులతో అశాంతి ఉంటుందన్నారు. గత రెండు సంవత్సరాలుగా నిధులు లేక గ్రామపంచాయతీలు వెనుకబడిపోయయని బకాయి ఉన్న బిల్లులు త్వరలో అందుతాయని అన్నారు. గ్రామపంచాయతీలో 90% ఎస్సీ ఎస్టీలే పనిచేస్తారని వారికి ఇన్సూరెన్స్ చేయించాలన్నారు. ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు ఓడిన వారికి ప్రాధాన్యత ఇస్తూ ఆప్యాయంగా పలకరించాలన్నారు. గ్రామాలలో సర్పంచులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా వచ్చే సీసీ రోడ్లే కాక ఆ నిధులతో గ్రామాలలో అంగన్వాడి భవనం ,మహిళా సమైక్య భవనం ,పాఠశాలలకు ప్రహరీ గోడలు, వాష్ రూమ్ లో గ్రామానికి ఒక గోదం కూరగాయల మార్కెట్ నిర్మించుకునే వెసులుబాటు ఉందని దాన్ని వెంటనే ఆయా గ్రామాల సర్పంచులు గ్రామపంచాయతీలో తీర్మానం చేసి ఎంపీడీవోలకు అందియాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ కల్పన ద్వారానే ఎస్సీ ఎస్టీలకు ప్రాధాన్యత కల్పించిందన్నారు. ఎస్సీ ఎస్టీ బిడ్డలు చక్కగా చదివి ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని అన్నారు .నేను కూడా గ్రామ సర్పంచిగా చేసి గ్రామానికి అభివృద్ధి పనులు చేసి నేటికీ తన సతీమణిని ఏకగ్రీవ సర్పంచిగా ప్రజలు ఎన్నుకున్నారని తాను చేసిన సేవల వల్లే అది జరిగిందని గుర్తు చేశారు. అంబేద్కర్ ఓటు హక్కు ద్వారానే ప్రజాస్వామ్యంలో ఎస్టీ ఎస్సీలకు తగిన ప్రాధాన్యత కల్పించిందన్నారు. సర్పంచులు తమ గ్రామాలలో ఉత్తమ సేవలందించి ఉత్తమ సర్పంచులుగా అవార్డు తీసుకోవాలన్నారు రాబోయే కాలంలో మరిన్ని ఉన్నతమైన పదవులలో చేపట్టాలని ఆకాంక్షించారు. తనకు దేవుడు వరమందిస్తే తన వర్గపు వారందరూ ఎలాంటి కష్టాలు లేకుండా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు సర్పంచులు ఉప సర్పంచ్లు ఏమైనా సమస్యలు ఉంటే తనకు నేరుగా ఫోన్ చేస్తే వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మురళి పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు రోడ్డు భద్రతా ప్రమాణాలను అందరూ పాటించాలని హెల్మెట్ ధరించాలని సూచించారు ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్యను సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం నూతనంగా గెలుపొందిన నియోజకవర్గస్థాయి సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు శాలువాలతో ఘనంగా సత్కరించి మేమెంటో ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి తహసిల్దార్ కృష్ణ, అంబేద్కర్ సంగం జిల్లా నాయకులు ఊరట్ల శివ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, అంబేద్కర్ జిల్లా నాయకులు తంబళ్ల బిక్షపతి ,పంబల రామచందర్ ,ఆకుల యాదగిరి, గోవు యాదగిరి, తాళ్ల ఆనంద్ కుమార్, సర్పంచులు కుమార్, కుత్బుద్దిన్, ఆకుల కొమరయ్య అంబేద్కర్ సంఘం నాయకులు, నర్సాపూర్ నియోజకవర్గం సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరమ్

# అధ్యక్షునిగా సింగి రామ్ రెడ్డి ఎంపిక



**మనోహరాబాద్, జనవరి 10. సిరి న్యూస్):** మెదక్ జిల్లా ఉప సర్పంచుల ఫోరమ్ అధ్యక్షునిగా మనోహరాబాద్ మండల ఉపసర్పంచ్ ల అధ్యక్షుడు, ముప్పిరెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ సింగి రామ్ రెడ్డి నీ ఎన్నుకున్నట్టు రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరమ్ వ్యవస్థాపకుడు రాములు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ జిల్లా మాజీ ఉప సర్పంచులు ఫోరమ్ రేణు కుమార్,జిలా సీనియర్ నాయకులు సింగి మహిపాల్ రెడ్డి ల కృషి తో పదవి పొందటం సంతోషంగా ఉందని రామ్ రెడ్డి తెలిపారు. గ్రామ సర్పంచ్ కందల రాజనర్సింహ, వార్డు సభ్యులు సరిత మహిపాల్ రెడ్డి,మహమ్మద్ సలీం, బంటు వెంకటలక్ష్మి నాగరాజు,సాదు, సత్యనారాయణ, కందల జానకి జహంగీర్ బాబు, శిమిడి శ్రీకాంత్, మూల రత్నమాల సిద్ధి రాములు ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానం చేశారు.

## జాగిలాలతో పోలీస్ లు తనిఖీలు



**వెల్దుర్తి, జనవరి 10, (సిరి న్యూస్) :** మత్తు పదార్థాల నివారణలో భాగంగా వెల్దుర్తి పట్టణ కేంద్రం లో ఉన్న పాన్ షాప్ లు,దాబాలు, కిరాణా దుకాణాలలో, వెల్దుర్తి ఎస్ ఐ రాజు ఆధ్వర్యంలో మెదక్ నుండి వచ్చిన బాంబ్ స్కాడ్. నార్కోటిక్ జాగిలాలతో మెదక్ ప్రత్యేక పోలీస్ బృందం తనిఖీలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని కిరాణాదుకాణాలను, హోటల్లలో నార్కోటిక్ జాగిలాలతో తనిఖీలు చేశారు. మాదక ద్రవ్యాల నిర్మూలనతో పాటు అవంచానీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఏవైనా మత్తు పదార్థాల గురించి అవాంఛనీయ సంఘటన తెలిసిన వెంటనే మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ కు వివరాలు తెలపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్, మెదక్ ప్రత్యేక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని
# పోలీసు సిబ్బందికి ట్రాఫిక్ చాలాన్



- ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం.. పాటించమని చెబుదాం
- హెల్మెట్ ధరించని 08 మంది పోలీసులకు ఫైన్ విధించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్
- హెల్మెట్, సెట్ బెల్ట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయండి
- అతివేగం ఆనందాన్ని వ్వొచ్చు కానీ, అదే వేగంతో ప్రమాదం కూడా రావొచ్చు
- ట్రాఫిక్ నిబంధనలు మన కుటుంబానికి రక్ష : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి జనవరి 10 (సిరి న్యూస్) :** జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం శనివారం ఉదయం సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ సిబ్బందితో కలిసి హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా విధులకు హాజరవుతున్న పోలీసు సిబ్బందికి, ఫైన్ విధించడం జరిగింది. ఈసందర్భంగా ఎస్పీ గారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. ముందుగా ట్రాఫిక్ నిబంధనలు పోలీసులుగా మనం పాటించి, ఇతరులకు చెప్పాలని అన్నారు. ఇటీవలి కాలంలో అనేక మంది పోలీసులు హెల్మెట్ ధరించక రోడ్డు ప్రమాదాలకు గురైన ఘటనలు చోటు చేసుకున్నాయని గుర్తుచేశారు. ఒక చిన్న తప్పిదం కుటుంబాన్ని రోడ్డున పడేసే పరిస్థితి తెస్తుందని,___ హెల్మెట్ తలకు మాత్రమే కాదు, మొత్తం కుటుంబానికే రక్షణ ఇస్తుందని అన్నారు. కావున విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచనలు చేశారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. చట్టం ముందు అందరూ సమానులేనని నిబంధనలు పాటించని పోలీసు సిబ్బంయికి కూడా ట్రాఫిక్ చాలాన విధించడం జరుగుతుందని అన్నారు. వాహనాదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్, సీట్ బ్లెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని అన్నారు. అతివేగం ఆనందాన్ని వ్వొచ్చు కానీ, అదే వేగం ప్రమాదానికి దారి తీయవచ్చు అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైన

# తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితిలో
# పటాన్చెరు నియోజకవర్గ యువజన నాయకులకు చోటు



- రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మెట్టు శ్రీధర్
- రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా డా. శ్రీనివాస్
- నియామక పత్రాలు అందించిన రాష్ట్ర అధ్యక్షుడు డా.కూన వేణుగోపాలకృష్ణ

**పటాన్ చెరు జనవరి 10, (సిరి న్యూస్)** :తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.కూన వేణు గోపాల కృష్ణ, జాతీయ యువజన వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి లో పని చేయుటకు పటాన్ చెరు కు చెందిన ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకుడు మెట్టు శ్రీధర్, జిన్నారం మండల కేంద్రానికి చెందిన దళిత బహుజన, యువజన ఉద్యమ నాయకుడు దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్ లు వీరు ఇరువురు సమాజంలో సుధీర్ఘ కాలంగా వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలతో సమాజ శ్రేయస్సు కోసం అనేక సామాజిక కార్యక్రమాలు తలపెడుతున్నందుకు, నేటి సమాజంలో యువతను సన్మార్గంలో తీసుకుపోవడం కోసం యువత అభ్యున్నతికి చేస్తున్న కార్యక్రమాల కృషిని పరిగణలోకి తీసుకొని వీరి సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితిని బలోపేతం చేసి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో యువజన సంఘాల సమితిని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయుటకు మెట్టుశ్రీధర్ ను తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా, దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్ ను తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందించారు. ఈ సంధర్భంగా మెట్టు శ్రీధర్, డా.ఏర్పుల శ్రీనివాస్ వీరిరువురు ఈ సందర్భంగా మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువజన సంఘాల సమితి బలోపేతం చేయడానికి మేము తలపెట్టిన సేవా కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణు గోపాలకృష్ణవారిని ఆహ్వానించి ఇరువురిని తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి బలోపేతానికి కృషి చేసేవిధంగా రాష్ట్ర స్థాయి ముఖ్య బాధ్యతలు అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మైనంపల్లి హనుమంత్ రావు జన్మదిన వేడుకలు



**నార్సింగి, జనవరి 10 (సిరి న్యూస్) :** మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంత్ రావు జన్మదిన కార్యక్రమాన్ని మండల కేంద్రంలో టెలికాం బోర్డు మాజీ సభ్యుడు అంచనూరి రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనహృదయ నేత మైనంపల్లి హనుమంత్ రావు ఇలాంటి జన్మదినాలు ఎన్నో చేసుకోవాలని, రాజకీయంగా ఇంకా ఎత్తుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు సుధాకర్, జప్తి శివునూరు సర్పంచ్ నరసింహులు, వార్డు సభ్యుడు ఆటో జానీ, మాజీ ఉప సర్పంచ్ రుక్కుద్దీన్, నాయకులు జహీర్, ప్రభాకర్, మోతీలాల్, యేమీకె రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన చాముండేశ్వరి మాత
# 43వ వార్షికోత్సవాలు



**చిలిపిచేడ్, జనవరి 10 (సిరి న్యూస్) :** చిలిపిచేడ్ మండలంలోని చిట్కుల్ మంజీరా తీరంలో వెలిసిన శ్రీ చాముండేశ్వరి మాత 43వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ముగిసాయి ఉత్సవాల్లో చివరి రోజు కావడంతో వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చిదర్శించుకున్నారు. ఆలయ నిర్వహికులు భక్తులకు రజక పూజలు నిర్వహించి వేడుకలను ప్రశాంతంగా ముగించారు. రాబోయే శరణ వరాత్రులను మరింత వైభవంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## రోడ్డుకిరువైపులా చెట్ల పొదలు తొలగింపు



**హత్నూర, జనవరి 10 (సిరి న్యూస్) :**మండలంలోని కాసాల గ్రామానికి రాకపోకలు సాగించే ప్రధాన రహదారికిరువైపులా అడ్డుగా ఉన్న చెట్ల పొదలను శనివారం పంచాయతీ పాలక వర్గం జెసిబి సహాయంతో తొలగించారు.ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలు,ముళ్ళ పొదలు ఇరువైపులా రోడ్డుపైకి దూసుకు రావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.అదే గాకుండా తరచుగా రోడ్డు ప్రమాద ఘటనలు చోటు చేసుకోవడంతో స్పందించిన పాలకవర్గం పొదలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేసిన పాలక వర్గాన్ని ప్రయాణికులు ప్రశంసించారు.

## సైన్స్ ఫెయిర్ కు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**పటాన్ చెరు, జనవరి 10, (సిరి న్యూస్) :** ఈ నెల 18 వ తేదీ నుండి కొల్లూరు గాడియం స్కూల్ లో నిర్వహించే దక్షణ భారత సైన్స్ ఫెయిర్ కు హాజరు కావాలని స్థానిక శాసన సభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆహ్వానం అందజేశారు. శనివారం నాడు పటాన్ చెరు లోని క్యాంపు కార్యాలయంలో ఎం ఎల్ ఏ ను కలుసుకుని ఆహ్వానం అందజేశారు. ఆయన వెంట మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, సైన్స్ ఫెయిర్ కమిటీ సభ్యులు మహారెడ్డి విఠల్ రెడ్డి, దేవదాస్ తదితరులు ఉన్నారు.



## పేట ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం కంటే

# మించిన సంతోషం నాకు లేదు

- పదేళ్లుగా ఈ రోజు కోసమే నేను ఎదురు చూస్తున్నాను
- ఇంటి జాగా లేని వారందరికీ ఇళ్ల స్థలాలు అందించే బాధ్యత నాది
- జగ్గారెడ్డిగా నేను మాట ఇస్తున్నాను





**సదాశివపేట. జనవరి 10 (సిరి న్యూస్) :** సదాశివపేటలో శనివారం నాడు టీపీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సిద్ధాపూర్ లో ఇండ్ల స్థలాల పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ 2013 లో ఉమ్మడి రాష్ట్రం లో కిరణ్ కుమార్ రెడ్డి హయాం లో సదాశివపేట పట్టణం లో ఇళ్ల స్థలాలు లేకుండా కిరాయి ఇళ్లలో ఉన్న పేదలకు 182 ఎకరాల లో ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. రైతుల నుండి మూడు లక్షల కు ఎకరా చొప్పున కొని భూమి ఇచ్చిన, 222 మంది రైతులకు సైతం ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. సదాశివపేట పట్టణ వాసుల తో పాటు, సదాశివ పేట మండలం లోని పేదలకు ఇళ్ల స్థలాలు,ఒక్కొక్కరికి 80 గజాల చొప్పున 5300 మందికి పట్టాలిచ్చామని, 2014లో కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాడు, సంగారెడ్డి లో టీ అర్ ఎస్ ను గెలిపించారు. రాష్ట్రం లో అధికారం లో లేదు, నేను ఎమ్మెల్యే గా లేను పవర్ లేదు. నేను ఇచ్చిన సమయం లోనే కబ్జాలోకి రండి అని చెప్పిన ఎవరు రాలేదు. టీ అర్ ఎస్ హయాం లో ఈ ప్లాట్ల వద్దకు పట్టా దారులు వస్తె పోలీసులతో బెదిరించి వెళ్ల గొట్టారు. పవర్ లేకపోవడంతో నేను ఏం చేయలేకపోయాను. నేను రాజకీయాల లో ఉంటా,కానీ ఎమ్మెల్యే గా పోటీ చేయ, నేను ఓట్లు అడగ. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో ఏడాది కింద మాట్లాడా, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో , కలెక్టర్ల తో మాట్లాడిన నెల రోజుల కింద కలెక్టర్ తో సమావేశమయ్యాను. ఈ పది సంవత్సరాలు టీ అర్ ఎస్ హయాం లో మీకు ప్లాట్ల కోసం ఇచ్చిన భూమి 180 ఎకరాలులలో 52 ఎకరాలు డబుల్ బెడ్ రూంలకు మీ సదాశివపేట లీడర్ ఇచ్చిండు. 50 ఎకరాల్లో కట్టిన డబుల్ బెడ్ రూంలలో కేవలం 320 మందికి ఇచ్చారు. 80 గజాల చొప్పున 50 ఎకరాల్లో 2011 మందికి ఇవ్వొచ్చు. అదే జాగాలో 50 ఎకరాల్లో 320 మందికి ఇచ్చినడు.మీ సదాశివపేట లీడర్. మీ ఊరు లీడర్ కు, హరీష్ రావుకు తెలివి లేదు. 10 ఎకరాల్లో మైనార్టీ కాలేజీ, 10 ఎకరాలలో గ్రౌండ్,10 ఎకరాలు ఖాళీగా ఉంది. 5300 మందికి సర్టిఫికెట్లు ఉన్నాయి. మీ ఊరు లీడర్, హరీష్ రావు కలిసి చేసిన తప్పిదానికి 180 ఎకరాలకు ఇప్పుడు 88 ఎకరాలు మిగిలిందన్నారు. ఉన్న 88 ఎకరాల్లో స్కూల్ కు, దవాఖానకు , మూడు మతాల ఆలయాలకు జాగా పోను 36 ఎకరాలు మిగిలింది. 36 ఎకరాల్లో 2011 మందికి 80 గజాల చొప్పున వస్తది. 2011 మందికి ఇక్కడ భర్తీ చే సే అవకాశం ఉంది. కేవలం సదాశివపేట పట్టణానికి చెందిన వారికి మాత్రమే ఇస్తామన్నారు. ఇంకా మిగిలిన వారికి ఇళ్ల స్థలాలు కావాలంటే 100 ఎకరాలు కావాలి. వ్యవసాయం చేయని, పంటలు పండని బీడు భూమి చూడమని, అధికారులకు, నాయకులకు చెప్పడం జరిగిందన్నారు. గతం లో సర్టిఫికెట్ ఉన్న వారికి,ఇంటి స్థలం ఉన్నవారికి ఫస్ట్ ప్రయారిటీ, ఆ తర్వాత మిగతా వారికి ఇస్తామన్నారు. ఇదివరకే స్థలం ఉన్నవారికి స్వయాన నేను రికమెండ్ చేసిన ఇవ్వద్దని కలెక్టర్ కు చెప్పానన్నారు. ఈ స్థలం లో రోడ్లు, కరెంట్ స్తంబాలు ఏపిస్తాను అని, సదాశివపేట పట్టణం లో గతం లో సర్టిఫికెట్ లు ఇచ్చిన వారందరికీ ఇంటి స్థలం వస్తదన్నారు. ఇది జగ్గారెడ్డి మాట, జగ్గారెడ్డి మాట ఇస్తే. అయ్యి తీరుతుంది అన్నారు. మిగిలిన వారికి సదాశివ పేట ఐబి వెనుకాల వెంకటాపూర్ రోడ్ లో భూమి చూడమని అధికారులకు చెప్పిన, అక్కడ కేటాయిస్తా. ఇప్పుడు స్థలాలు ఇస్తా, వచ్చే ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపిస్తా. కులాలు, మతాలకు అతీతంగా ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇస్తామని, సగటు మనిషి నెలకు లక్ష రపాయలు, నెలకు కోటి రూపాయలు సంపాదించిన సరే రోజుకు 100 రూపాయల తిండి కంటే ఎక్కువ తినలేరు. సామాన్యు లు పేదల బతుకులే సంతోషం, ఎదైన తినగలం. కోటీశ్వరుడికి కోడి తింటే అరగదు. మీకు ఇళ్ల స్థలం ఇస్తే నెలకు ఐదువేల కిరాయి తప్పుతదిని, జగ్గారెడ్డీ గా నేను ఇచ్చిన మాట అమలవుతుందన్నారు. పట్టా సర్టిఫికెట్లు లేనివారికి సైతం దరఖాస్తు చేసుకుంటే ఇంటి స్థలం ఇస్తాం. 2012 లో ఐదువేల మందికి ఇంటి స్థలాలు ఇస్తే, 2014 లో ఎమ్మెల్యే గా పోటీ చేసినప్పుడు సదాశివపేట టౌన్ లో నాకంటే టీ అర్ ఎస్ పార్టీ కి మూడువేల ఓట్లు ఎక్కువ ఇచ్చారు. నేను ఆ రోజు గెలిచి ఉంటే, మీరు మీ ప్లాట్ల లో కబ్జాలో ఉండేవారు కదా, 2018 లో ఎమ్మెల్యే గా గెలిచిన, అప్పుడు కూడా సదాశివపేట లో నాకంటే 3 వెలు ఎక్కువ మెజారిటీ ఇచ్చారు. మొన్న ఎన్నికల్లో నేను నిలబడా అన్నా, అయినా నిలబెట్టారు, మొన్న ఎన్నికల్లో సైతం నాకంటే టీ అర్ ఎస్ కు ఆరువేల మెజారిటీ ఎక్కువ ఇచ్చారు. మీరు ఈ మూడు ఎన్నికల్లో జాగ్రత్తగా ఉంటే, మీ ప్లాట్ల మీకు వచ్చేవి కదా. మీ ఓటు, మీ బలం, మీ ఓటు ను పైసలకో , మందుకో అమ్ముకోకుండ, మీ బతుకు దెరువు కోసం వాడుకోండి.పదేళ్లుగా మీరు ఎదురు చూస్తున్న ప్లాట్లు, రెండు నెలల్లో వస్తాయన్నారు. ఇదే జాగ లో మీకు స్థలాలు ఇచ్చి మీతో కలిసి భోజనం చేస్తానన్నారు. 2011 మందికి ఇక్కడా మిగతా వారికి వెంకటాపూర్, నిజాం పూర్ రోడ్లో ఇస్తాను. మీకు టౌన్ లో 60,70 గజాల్లో ప్లాట్ ఉంటే ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్లు కొత్తగా దరఖాస్తు చేసుకునే వాళ్ళు 20 వ తేదీ తర్వాత మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకోండి అని తెలిపారు. నా పదేళ్ల కోరిక ఇది, పదేళ్ల నుండి ఈ రోజు కోసం ఎదురచూస్తున్న, మీ అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడ మే ఆనందం.అంతకంటే ఎక్కువ ఆనందం నాకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కమిషనర్ శివాజీ, తహసిల్దార్ బాలరాజు, సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, నాయకులు పట్నం సుభాష్, శంకర్ గౌడ్, గుండు రవి, నాగరాజు గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, చోటు, శరత్ చంద్ర, వాజిద్, బిట్ల ప్రేమ్ కుమార్, కొత్త గొల్ల శేఖర్, సజ్జి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తూప్రాన్ గీత స్కూల్ విద్యార్థినికి రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి




**తూప్రాన్ జనవరి 10 సిరి న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పట్టణ పరిధిలోని గీతా స్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయి మొదటి బహుమతి సాధించిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని బి మహతిని శనివారం రోజు అభినందించిన స్కూల్ యజమాన్యం 53 వ రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శనీ లో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో 7,8 ,9 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రదర్శనలో గీత స్కూల్ తొమ్మిదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని బి మహతి తయారు చేసిన వ్యర్థాల నిర్వహణ ప్రత్యామ్నాయం అనే అంశం విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి అందుకుని జాతీయ స్థాయికి ఎంపికైంది జాతీయ స్థాయితో పాటు సౌత్ ఇండియా ప్రదర్శనకు సైతం ఎంపికైనది ఎస్ ఐ ఎస్ ఎఫ్ సౌత్ ఇండియా సైన్స్ ఫెస్టివ్ ఈ నెల 19 నుండి 23 వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కొల్లూరులో జరిగే ప్రాజెక్ట్ ల ప్రదర్శనలో పాల్గొననున్నది జాతీయ స్థాయిలో రెండు బహుమతులను సాధించిన విద్యార్థిని మహతికి కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన బహుమతుల కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అంజిరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం మెమెంటో అందుకున్న విద్యార్థిని మొహతి ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు చైర్ పర్సన్ ఉష డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్ నారాయణ గుప్త భరత్ మౌనిక ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ గైడ్ టీచర్ సల్మా మరియు సైన్స్ ఉపాధ్యాయులు మహతిని అభినందించారు..

# బీవీఆర్ఐటీ కళాశాలలో ఆవిర్భవ్-2కే16 వేడుకలు




**నర్సాపూర్, జనవరి 9 (సిరి న్యూస్) :** రెట్రో అనగా గతాన్ని గుర్తు చేసుకుంటూ అనే ఇతివృత్తంతో సాంప్రదాయదినోత్సవం ఆవిర్భవ్-2కె16 ను శనివారం బి వి రాజు సాంకేతిక విద్యా సంస్థ నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా రంగోలి, మెహందీ పోటీలు, సంప్రదాయ వస్త్రధారణతో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది సందడి చేశారు. ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే మాట్లాడుతూ సంస్కృతులను సంప్రదాయాలను గౌరవించాలని అదే మన ఐక్యత అని చెప్పారు.. ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ డా. లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు జరగడానికి చైర్మన్ కె వి విష్ణురాజు ప్రోత్సాహం సహకారం విద్యార్థులకు ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు విద్యార్థులకు సాంప్రదాయ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు నూతన సాంప్రదాయ వస్త్రాలతో కూచిపూడి, భరతనాట్యం, సంప్రదాయపాటలకు నృత్యం చేశారు.రంగవల్లులతో, చిన్న చిన్న గుడిసెలు వేసి పల్లెటూరి వాతావరణం కల్పించి సంక్రాంతి వేడుకలు జరిపారు.. ఇంజినీరింగ్ కళాశాల మేనేజర్ బాపిరాజు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కాలేజీ సురేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# ఎస్సీ, ఎస్టీ సర్పంచ్‌లకు సన్మానం

- **ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య**



**చిలిపిచేడ్ జనవరి 10 (సిరి న్యూస్):** చిలిపిచేడ్ మండలంలోని ఎస్సీ ఎస్టీ సర్పంచులను మన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో చిలిపిచేడ్ ఎస్సీ ఎస్టీ నూతన సర్పంచులకు సన్మాన కార్యక్రమాన్ని తునికి నల్ల పోచమ్మ ఆలయ పరిధిలో ఏర్పాటు చేయడం జరిగింది. సర్పంచుల సన్మాన కార్యక్రమానికి మండల అధ్యక్షులు బేకరీ బాల్రాజ్ ఆధ్వర్యంలో మండలంలోని నూతన ఎస్సీ, ఎస్టీ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని నర్సాపూర్ తాలూకా నూతన ఎస్సీ ఎస్టీ సర్పంచులకు పలు సూచనలు చేసి చట్టపరమైన విధి విధానాలను నూతన సర్పంచులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు బేకరీ యశోద బిక్షపతి,తలారి రాములు, ఆర్ కూన్య, నీలి పాండు, ఆనంద్, మౌనిక గణేష్, సుజాత మాంజా, కే సుజాత, దుర్యా, జీవుల ఎస్సీ ఎస్టీ సర్పంచులు వార్డ్ మెంబర్లు ఉప సర్పంచ్లు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికే ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమం

- **జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి**



**గజ్వేల్, జనవరి 10 (సిరి న్యూస్)** కుకునూర్పల్లి మండలం ముద్దాపూర్ గ్రామంలో రైతుల ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కా ర్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని రైతులందరు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవాలని తద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పొందడానికి ఈ రిజిస్ట్రీ నెంబర్ తప్పనిసరి కాగా ఇప్పటివరకు నమోదు కానీ రైతులందరు ఆధార్‌తో పాటు భూయాజమాన్య పాస్ పుస్తకం,మరియు ఆధార్‌కు లింకు చేసిన మొబైల్ నెంబరు తీసుకోని తమ సంభందిత వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర కానీ లేదా సమీప మీసేవ సెంటర్ కి వెళ్లి నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి గోవింద రాజు , వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీహరి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పేటలో ప్రజావాణికి హాజరుకానున్న కలెక్టర్ రాహుల్ రాజ్



**పెద్ద శంకరంపేట, జనవరి 10 (సిరి న్యూస్) :** సోమవారం నిర్వహించే ప్రజావాణి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం తోపాటు మండల స్థాయిలో తాహాసిల్దార్ , ఎంపీడీవో కార్యాలయంలో కూడా నిర్వహించడం జరుగుతుంది.. ప్రజావాణి అంటేనే ప్రజలు నేరుగా అధికారులకు అందుబాటులో ఉండడం ,ప్రజల సమస్యల్ని అధికారులు విన్నవించడం వాటి పరిష్కారాన్ని సూచించడం. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వినూత్న ఆలోచన తో జిల్లా కేంద్రంతో పాటు స్థానిక మండల తహసిల్ ఎంపీడీవో, ఆర్డీవో కార్యాలయాల్లో కూడా ఈ సోమవారం నుండి ప్రజావాణి పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జనవరి .12 ఈ సోమవారం కలెక్టర్ స్వయంగా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో హాజరుకానున్నారు. ప్రజల దూర బారాల్ని తగ్గించడం, ప్రజల సమయాన్ని వృధా చేయకుండా, ప్రయాణ బత్యాలని వృధా చేయకుండా ఉండేందుకు ఒక వినూత్నమైన ఆలోచన చేయడం జరిగిందని దాన్ని ప్రతిష్టపరిచేందుకు ప్రతి వారం కలెక్టర్ కూడా ఒక్కొక్క మండల కేంద్రంలో పాల్గొంటారని,సోమవారం నుంచి ఆయా మండల కేంద్రాల్లోని ప్రజలందరూ తహసిల్ , ఎంపీడీవో కార్యాలయలలో సమస్యల ఫిర్యాదులను అధికారులకు తెలుపవచ్చన్నారు. అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉరివేసుకొని ఆత్మహత్య

- **ఆరోగ్య పరిస్థితి బాగాలేక**

**నర్సాపూర్ జనవరి 10 (సిరి న్యూస్):** ఆరోగ్య పరిస్థితి బాగా లేక మనస్థాపం చెంది బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిన్న చింతకుంట గ్రామంలో జరిగింది వివరాల్లోకి రాములుకు ముగ్గురు కూతురులు ఉండగా చిన్న కూతురు ఎర్ర దీపిక (17) చిన్నప్పటి నుంచి మూర్చ రోగంతో బాధపడేవారు గత రెండు సంవత్సరాలు నుండి గొంతు సమస్య ఉండడం వలన టాబ్లెట్లు వేసుకోవడానికి కూడా ఇబ్బందిగా ఉండేది, కొన్ని సంవత్సరాలు క్రితం దీపికకు పక్షవాతం రాగా ఎడమ చేయి, ఎడమ కాలు రెండు పనిచేయకపోవడంతో కొన్ని రోజుల నుండి తనలో తాను బాధపడుతూ మనస్థాపం చెంది శనివారం ఉదయం ఇంట్లో ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని తండ్రి ఫిర్యాదు మెరుగు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంజిత్ కుమార్ తెలిపారు..

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.